


సిరిసిల్ల టౌన్: జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మార్కండేయ ఆలయ పనులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కేటీఆర్



సిరిసిల్ల: యువ ఆత్మీయ సమ్మేళనం తర్వాత యువకులతో మంత్రి కేటీఆర్

# అధైర్యపడొద్దు.. అండగా ఉంటా



సిరిసిల్ల: సిరిసిల్ల పట్టణంలోని మార్కండేయ ఆలయ ఆవరణలో స్థానిక పద్మశాలీ సంఘం నాయకులతో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్

- సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్
- పీఏసీఎస్ చైర్మన్, సర్పంచ్ కుటుంబ సభ్యులకు పరామర్శ

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 27: అధైర్యపడొద్దు.. అన్నివిధాలా అండగా ఉంటానని సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర ఐటీ, మున్సిపల్, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ బాధిత కుటుంబాలకు భరోసానిచ్చారు. తంగళ్లపల్లి మండలం మండెపల్లికి చెందిన సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్ అన్న బాలరాజుగౌడ్ ఇటీవలే మృతి చెందాడు. ఈ క్రమంలో అమాత్యుడు రామన్న శుక్రవారం మండెపల్లికి చేరుకుని, బాలరాజుగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. బండి దేవదాస్‌తో మాట్లాడి, బాలరాజుగౌడ్ మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఇందిరానగర్‌లో సర్పంచ్ పిట్ల నాగరాజును పరామర్శించారు. నాగరాజు తండ్రి అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందగా, మృతికి గల కారణాలు తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఎంపీపీ పడిగెల మానస, ఏఎంసీ చైర్‌పర్సన్ పూసపల్లి సరస్వతి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ గుగ్గిళ్ల ఆంజనేయులుగౌడ్, ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెద్దూరి తిరుపతి, నాయకులు పడిగెల రాజు, కోడి అంతయ్య, సద్ద రోజా, కోడం సంధ్యారాణి, మోర నిర్మల, నేరెళ్ల అనిల్‌గౌడ్, నవీన్‌రెడ్డి, భానుమూర్తి, పరశురాములు, జగత్, దుర్గయ్య, దేవేందర్, ఎండీ హమీద్, సాహేదాబేగం, శ్రీనివాస్ ఉన్నారు.

## ఆలయ నిర్మాణానికి సహకరిస్తా

సిరిసిల్లకు గిన్ని పనులు చేసినా.. ఈ ఒక్క పని (మార్కండేయ దేవాలయ నిర్మాణం) చేయలేనా.. నాపై నమ్మకం ఉంచండి.. అని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. యువ ఆత్మీయ సమ్మేళనం అనంతరం సిరిసిల్లలోని గాంధీచౌక్ సమీపంలోని నిర్మాణంలో ఉన్న మార్కండేయ ఆలయానికి చేరుకున్నారు. నిర్మాణ పనులను పరిశీలించిన తర్వా త పనుల పురోగతిపై సంఘం నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన తర్వాత పద్మశాలీ సంఘం నేతలతో మాట్లాడారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందించి, మహాద్భుతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అక్కడి నుంచి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కొండ అనూష ఇంటికెళ్లారు. వారి కుటుంబ సభ్యులు, స్థానికులు అమాత్యుడి ఫొటోలు దిగారు. అక్కడే తేనీటి విందు స్వీకరించారు. అనంతరం క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. మంత్రి కేటీఆర్‌తో యువకులు, అభిమానులు సెల్ఫీలు తీసుకొని సందడి చేశారు.

*- సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కేటీఆర్*



సిరిసిల్ల టౌన్: పట్టణంలోని మార్కండేయ ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి కేటీఆర్



సిరిసిల్ల రూరల్: సర్పంచ్ నాగరాజును పరామర్శిస్తున్న మంత్రి కేటీఆర్



సిరిసిల్ల టౌన్: మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కోండ అనూష కుటుంబ సభ్యులతో మంత్రి కేటీఆర్



సిరిసిల్ల: మంత్రి కేటీఆర్‌కు పూలమొక్కను అందిస్తున్న రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కటారి రేవతిరావు

# సాగుకు పైసలివ్వని కాంగ్రెస్‌ను సాగనంపుదాం

- గంభీరావుపేటలో హస్తం పార్టీ దిష్టిబొమ్మ దహనం



మండల కేంద్రంలో కాంగ్రెస్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎంపీపీ, నేతలు

గంభీరావుపేట, అక్టోబర్ 27: రైతులకు పంట పెట్టుబడిని అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ప్రజలు సాగనంపడం ఖాయమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. యాసంగి పంటలకు పెట్టుబడి సాయం ఆపాలంటూ కాంగ్రెస్ ఇచ్చిన ఫిర్యాదును నిరసిస్తూ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో ఆ పార్టీ దిష్టిబొమ్మలను రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం దహనం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ, సర్పంచ్ కటకం శ్రీధర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, జడ్పీకో ఆప్షన్ సభ్యుడు అహ్మద్, ఆర్‌బీఎస్ కన్వీనర్ రాజేందర్, వైస్ చైర్మన్లు ఎర్ర రామాంజగౌడ్, లింగం యాదవ్, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, కమ్మరి రాజారాం, గంద్యాడపు రాజు, లక్కిరెడ్డి కమలాకర్‌రెడ్డి, నాగరాజుగౌడ్, లక్కిరెడ్డి లత, నిరంజని, కరువారి శంకర్, వహీద్, చెవుల మల్లేశం, చేరాల వెంకటస్వామిగౌడ్, ఇబాదుల్లా ఖాన్, వెంకటేశ్‌గౌడ్, రత్నాకర్, కిశోర్, అనిల్, పిట్ల బాబు, శంకర్‌గౌడ్, షఫి, ఎగదండి రవి, సుమన్, శివయ్య, దేవయ్య, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# నేడు రాజన్న ఆలయం మూసివేత

వేములవాడ టౌన్, అక్టోబర్ 27: రాహుగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయాన్ని శనివారం సాయంత్రం మూసివేయనున్నట్లు స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ వెల్లడించారు. శనివారం రాత్రి 1.16 గంటల నుంచి రాత్రి 2.25 గంటల వరకు ఈ గ్రహణం ఉంటుందని తెలిపారు. శనివారం సాయంత్రం 4.15 గంటల నుంచి రాజన్న ఆలయంతోపాటు అనుబంధ దేవాలయాలైన బద్ది పోచమ్మ, శ్రీ భీమేశ్వరాలయం, నగరేశ్వరాలయాలతో పాటు నాంపెల్లి లక్ష్మీనరసింహా స్వామివారి ఆలయం కూడా మూసి ఉంటాయని తెలిపారు. గ్రహణం విడిచిన పిదప 29న ఉదయం ఆలయ సంప్రోక్షణ ప్రాతఃకాల పూజల తర్వాత ఉదయం 6గంటలకు భక్తుల దర్శనం ఉంటుందని పేర్కొన్నారు.



వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును కలిసిన జడ్పీటీసీ మ్యాకల రవి, అనుపురం గ్రామ బీఆర్ఎస్ నాయకులు

# చల్మెడను కలిసిన అనుపురం నాయకులు

వేములవాడ రూరల్, అక్టోబర్ 27 : వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును శుక్రవారం జడ్పీటీసీ మ్యాకల రవితో పాటు అనుపురం సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మ్యాకల రవి మాట్లాడుతూ, గ్రామ సమస్యలను చల్మెడకు వివరించామన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన చల్మెడ మాట్లాడుతూ గెలిచిన మూడు నెలల్లో ముంపు గ్రామాల సమస్యలతో పాటు గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల్లో ముంపు గ్రామాలకు ప్రత్యేక స్థానం కల్పిస్తామన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను, వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండపల్లి వెంకటరమణరావు, టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ వనపట్ల సందీప్‌రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు మెర్గు శ్రీనివాస్‌గౌడ్, అగ్రహారం ఆలయ డైరెక్టర్ వనపట్ల నర్సింహారెడ్డి, చిట్ల సతీశ్, ఎర్రం ముత్తయ్య, జనార్దన్‌రెడ్డి, రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.